WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి    సంపుటి : 12    సంచిక : 282  బుధవారం 11-2-2026    పేజీలు : 8    వెల : 5-00

## మున్సిపల్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

**కాంగ్రెస్ చర్యలపై ఇసికి బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు**



హైదరాబాద్,**నవతరం**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తుంగలో తొక్కుతోందని భారత రాష్ట్ర సమితి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినిని కలిసి, అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలపై సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించింది. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి కాంగ్రెస్ నేతలు అడ్డదారులు తొక్కుతున్నారని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రచారం ముగిసినా.. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్

మిగతా 2లో

## నటుడు రణ్‌వీర్ సింగ్ కు బెదిరింపులు

**నటుడి నుంచి రూ. కోట్లు డిమాండ్**




వివరాలు 2లో

## అర్జున్ టెండూల్కర్ వివాహం

కుటుంబంతో కలసి ప్రధానిని ఆహ్వానించిన సచిన్

రాష్ట్రపతి, రాహుల్, అమిత్ షాలకు కూడా ఆహ్వానం





2లో



## అసెంబ్లీలో ఇక డిజిటల్ హాజరు విధానం

**సంతకాల రిజిస్టర్‌కు చెల్లుచీటీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక నిర్ణయం**
**గవర్నర్‌ను కలసి సమావేశాలకు ఆహ్వానం**

మిగతా 2లో

అమరావతి,**నవతరం**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. వైకాపా ఎమ్మెల్యేల వరుస గైర్హాజరు నేపథ్యంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకనుంచి డిజిటల్ విధానంలోనే ఎమ్మెల్యేల హాజరు తీసుకోవాలని నిర్ణయించారు. ఇకపోతే అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అధికారులు, పోలీస్ అధికారులతో స్పీకర్ అయ్నయన్నా, డిప్యూటి స్పీకర్ రఘురామరాజులు సమావేశమయ్యారు. కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇదిలావుంటే సభకు హాజరు కాని సభ్యులు జీతాలు తీసుకోవడం, ఎమ్మెల్యేలుగా కొనసాగడం సబబా?

- మిగతా 2లో పేజిలో

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు



- మూడు వేల అదనపు
- బలగాలతో ఎన్నికల బందోబస్తు
- పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్
- ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై సమగ్ర దర్యాప్తు డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి

2లో




# నేడే పోలింగ్

- మునిసిపల్ ఎన్నికలకు సర్వం సన్నద్ధం
- 116 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్లు
- 52 లక్షల మందికి పైగా ఓటర్లు
- 2981 స్థానాలు.. 12,944 మంది పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 10**నవతరం**

తెలంగాణలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల ప్రక్రియ కీలక ఘట్టానికి చేరుకుంది. రాష్ట్రంలోని 116 మునిసిపాలిటీలు, ఏడు కార్పోరేషన్ల పరిధిలోని వార్డు, డివిజన్లకు బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. మొత్తం 52,17,413 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. అందులో మహిళలు 26,67,025 మంది, పురుషులు 25,49,750 మంది, ఇతరులు 638 మంది ఉన్నారు. అధిక సంఖ్యలో ఉన్న మహిళా ఓటర్లే ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. 116 మునిసిపాలిటీల్లోని మొత్తం 2,582 వార్డులకు గానూ ఇప్పటికే 12 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. ఒక వార్డులో ఎన్నిక వాయిదా పడింది.మిగిలిన 2,569 వార్డుల్లో బుధవారం పోలింగ్ నిర్వహిస్తారు. మున్సిపాలిటీల్లో 10,719 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఏడు కార్పోరేషన్ల పరిధిలో 414 డివిజన్‌లు ఉండగా రెండు చోట్ల ఏకగ్రీవమైంది. 412 స్థానాలకు నేడు పోలింగ్ జరుగుతుంది.

మిగతా 2లో

## బీఆర్ఎస్ నేతలు ట్యాపింగ్ ఆపలేదు!

- విదేశాల నుంచి తెచ్చిన పరికరాలు దాచిపెట్టి ట్యాపింగ్
- అవి ఏ ఫాంహౌస్‌లలో ఉన్నా గుర్తిస్తాం.. వారిని శిక్షిస్తాం
- ఓటు వేయమని ఉద్యోగులను అడిగితే తప్పేంటి?
- పురపాలికల్లోనూ ప్రజలు కాంగట?్రకే పట్టం కడతారు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో



## తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

- నిధుల్లో కోత.. ఫెడరలిజంపై దాడే...
- సొమ్ములు మావి... గొప్పలు మీవా.?
- ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం కాదు
- అది తెలంగాణ ప్రజల సొమ్ము
- తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు...
- కేంద్ర పథకాలతో కలిపి ఇచ్చింది 51 వేల కోట్లు మాత్రమే.
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం



కేంద్ర ఆర్థిక విధానాల వల్ల దేశానికి అధికంగా ఆదాయం సమకూరుస్తున్న దక్షిణాది రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని,రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు.

## బెంగళూరు చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్

తిరుపతి మీదుగా వెళ్లేలా ప్లాన్ చేయండి

కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు చంద్రబాబు వినతి



2లో

## నిధుల విడుదల కోసం నిర్మలా సీతారమన్‌తో భేటీ

**అమరావతికి చట్టబద్ధతపై అమిత్‌షాతో చర్చ**



మిగతా 2లో

## నిధుల విడుదల కోసం నిర్మలా సీతారామన్‌తో భేటీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత వ్యవహారంపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే పార్లమెంట్‌లో బిల్లు పెట్టాబడ్జెబ్జడెట్ రెండో దశ సమావేశాల్లో బిల్లు పెట్టాలని అమిత్‌షాను సీఎం కోరినట్లు సమాచారం. దీంతో పాటు రాష్ట్రానికి చెందిన మరికొన్ని అంశాలపైనా కేంద్ర హోంమంత్రితో సీఎం చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు తదితర అంశాలపై ఆమెతో చర్చించారు. సీఎం వెంట రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు.

## బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10
:బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్‌ను తిరుపతికి కనెక్ట్ చేసేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖమంత్రి అశ్విని వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా అశ్విని వైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. ఏపీని టచ్ చేస్తూ వెళ్లే మూడు హై స్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడంపై కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టుల పూర్తి, కొత్త రైలు మార్గాలు, సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని సీఎం కోరారు. తాడిపత్రి నుంచి ముంబయి జేఎన్‌పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలన్నారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. ఉత్తర-దక్షిణ భారత్‌లను కలిపేలా ఇటార్సీ- విజయవాడ మధ్య ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్ పూర్- చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ కారిడార్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమ సహా ఆదివాసీ ప్రాంతాలను కనెక్టు చేసేలా వివిధ కొత్త రైల్వేమార్గాల ప్రతిపాదనల్ని ఆమోదించాలని కోరారు. విశాఖ-విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. హైదరాబాద్- శ్రీశైలం- మార్కాపురం కొత్త రైల్వే లైన్ ద్వారా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీని పెంచాలని, తిరుపతి మీదుగా విజయవాడ-బెంగుళూరు మధ్య వందేభారత్ సర్వీసును నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. వివిధ ఎక్స్ ప్రెస్ రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వటంతో పాటు రైలు బోగీ నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

హైదరాబాద్,ఫిబ్రవరి10 తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని చెప్పారు. ఇతర శాఖల నుంచి మూడు వేల అదనపు బలగాలను ఎన్నికల బందోబస్తు సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో 1,183 లైసెన్స్‌డ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం. . 181 ఫ్లయింగ్ స్క్వాడ్స్ సిద్ధం చేశాం. ఇప్పటివరకు రూ.3.09 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 142 కేసులు నమోదు చేశామని అన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం. మహాదేవప్ప ఆత్మహత్య లేఖ రాయలేదని తెలిసింది. అయితే విచారణలో వివరాలు తెలుస్తాయని అన్నారు. హైదరాబాద్ ఎఫ్ఎస్ఎల్ ప్రమాదం ఎలా జరిగిందనేది విచారణ చేస్తున్నాం. ఏసీబీ కేసు 2015లో ఉన్న ఆధారాలు కోర్టుకు ఇచ్చాం. ఫోన్ ట్యాపింగ్ కేసులో కూడా అన్నీ పరిశీలించి నివేదికలు ఇచ్చాం. సాంకేతిక నిపుణులతో డేటాను రిట్రీవ్ చేస్తున్నాం అని డీజీపీ తెలిపారు.

## తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి10 కేంద్ర ఆర్థిక విధానాల వల్ల దేశానికి అధికంగా ఆదాయం సమకూరుస్తున్న దక్షిణాది రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు, రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. వికసిత్ భారత్ అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు. 2018-19 నుంచి 2022-23 వరకు ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుండే పావుభాగానికి పైగా రూ. 22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు. అయినప్పటికీ, ఈ స్థాయిలో ఆదాయం ఇచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# నేడే పోలింగ్

(మొదటి పేజీ (తరువాయి)

2225 మంది పోటీలో ఉన్నారు. మొత్తంగా 2,981 స్థానాలకు 12,944 మంది బరిలో ఉన్నట్లయింది. మునిసిపాలిటీల్లో 6017 పోలింగ్ కేంద్రాలను, కార్పోరేషన్లలో 2,174 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. ఎన్నికల ప్రక్రియలో 41,773 మంది పోలింగ్ సిబ్బంది, 1,379 మంది రిటర్నింగ్ అధికారులు పని చేస్తున్నారు.
పోలీస్ శాఖ భద్రత పరంగా అన్ని ఏర్పాట్లు చేసింది. సమస్యాత్మకమైన 8,191 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్ఈసీ కార్యదర్శి లింగ్యా నాయక్ వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన రోజు నుంచి రెండున్నర కోట్ల రూపాయల విలువైన నగలు, నగదు, మద్యం




స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. 1,19,68,200 నగదు, రూ.1,04,81,164 మద్యం, రూ.15,68,085 విలువైన డ్రగ్స్, రూ.16,29,550 విలువైన నగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమస్యలు, ఫిర్యాదులు, సందేహాల నివృత్తి కోసం పౌరులకు టోల్‌ఫ్రీ నంబర్ 92400-21456ను కేటాయించారు. టీఈ పోల్ యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. దీనిద్వారా పోలింగ్ కేంద్రాలను గుర్తించవచ్చు. ఓటర్ స్లిప్పులను జనరేట్ చేసుకోవచ్చు.

## బీఆర్ఎస్ నేతలు ట్యాపింగ్ ఆపలేదు!

ఖమ్మం, ఫిబ్రవరి 10: రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలు ఇంకా ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడుతూనే ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు వాడుతున్న పరికరాలు ఏ తోటల్లో, ఫాంహచి?సల్లో ఉన్నా గుర్తించి, బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. మంగళవారం ఆయన ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు వద్దిరాజు రవిచంద్ర, తాతా మధుసూదన్, కందాళ ఉపేందర్‌రెడ్డి తదితరులు తనపై చేసిన ఆరోపణల మీద మంత్రి పొంగులేటి ఘాటుగా స్పందించారు. బీఆర్ఎ?సను ఓడించేందుకు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ టెలీకాన్ఫరెన్సులు పెట్టారని, తాము దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని పేర్కొనడాన్ని ఖండించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ చేసి ఇతరుల సమాచారాన్ని తెలుసుకున్న అలవాటును ఇంకా వదిలిపెట్టలేదన్నారు. విదేశాల నుంచి తెచ్చిన పరికరాలు దాచిపెట్టి ఇంకా వినియోగిస్తున్నారని, వాటితో ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వాటిని ఎక్కడ అమర్చినా పట్టుకొని తీరతామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉద్యోగులు కూడా ఓటర్లేనని, ప్రభుత్వం వారిని ఓటు అడగడం సహజమని చెప్పారు. తన నియోజకవర్గంలోని ఏదులాపురం మునిసిపాలిటీలో ఉద్యోగుల కుటుంబాలు కూడా నివసిస్తున్నాయని, వారిని ఓటు వేయాలని కోరితే.. దాన్ని కూడా బీఆర్ఎస్ నేతలు ట్యాప్ చేశారని ఆరోపించారు. ఉద్యోగులతో మాట్లాడిన విషయాలు ఎలా బయటకు వచ్చాయనేదానిపై దర్యాప్తు జరిపిస్తామన్నారు.

## అసెంబ్లీలో ఇక డిజిటల్ హాజరు విధానం







అని వివిధ సందర్భాల్లో స్పీకర్ అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకున్న విచక్షణాధికారాలతో ఎమ్మెల్యేల హాజరుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి ఇప్పటి వరకు వైకాపాకు చెందిన 11 మంది ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగానికి హాజరుకావడం తప్ప.. శాసనసభ సమావేశాల్లో పాల్గొనడం లేదు. వరుసగా 60 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరైతే.. ఆ సభ్యుడిపై అనర్హత వేటు వేయవచ్చని చట్టంలో ఉందని శాసనసభ వ్యవహారాలశాఖ అధికారులు చెబుతున్నారు. గవర్నర్ ప్రసంగం సమయంలో సభకు వచ్చినంత మాత్రాన సమావేశాలకు హాజరైనట్టు పరిగణనలోకి తీసుకోరని తెలుస్తోంది. దీనిపై చర్చ జరుగుతున్న సమయంలో.. గత పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, దొంగ చాటుగా సంతకాలు చేసి వెళ్లిపోకుండా డిజిటల్ హాజరు ప్రవేశ పెట్టాలని స్పీకర్ నిర్ణయించారు. నేటి గవర్నర్ ప్రసంగం అసెంబ్లీ సమావేశాల్లో కౌంట్ కాదనేది ప్రభుత్వ వర్గాల వాదన. గవర్నర్ ప్రసంగం తర్వాత జరిగే బీఏసీ సమావేశంలో సభ ఎన్నిరోజులు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. వైకాపాకు చెందిన ఎమ్మెల్యేలు ఇప్పటి వరకు బీఏసీ సమావేశానికి హాజరైన సందర్భాలు లేవు. ఈ క్రమంలో ఇకపై అసెంబ్లీకి హాజరైన ఎమ్మెల్యేలు హాజరు డిజిటల్ పద్ధతిలో నమోదు చేయాలని అసెంబ్లీ అధికారులకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆదేశాలు ఇచ్చారు.. దీంతో, ఇకపై రిజిస్టర్ లో హాజరు పద్ధతి ఉండదని.. ఎమ్మెల్యేలకు బులిటెన్ విడుదల చేశారు అసెంబ్లీ సెక్రెటరీ జనరల్ ప్రసన్న కుమార్. అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సభకు రాకుండానే హాజరు పట్టికలో సంతకం చేస్తున్నారని ఇప్పటికే విమర్శలు వస్తున్నాయి.. వైసీపీ ఎమ్మెల్యేలు కొందరు అసెంబ్లీ లోపలికి రాకుండా సంతకాలు పెట్టి వెళ్లిపోతున్నారనే చర్చ జరుగుతోంది. ఇలాంటి సమయంలో డిజిటల్ అటెండెన్స్ పై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం ఆసక్తికరంగా మారింది.. బుధవారం వైఎస్ జగన్ కూడా అసెంబ్లీకి హాజరవుతారని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఇప్పటికే క్లారిటీ ఇచ్చిన విషయం విదితమే.. ఇదిలావుంటే అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ప్రారంభం కానున్నందున గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు మర్యాదపూర్వకంగా కలిశారు.

## నటుడు రణ్‌వీం సింగ్ కు బెదిరింపులు

ముంబై,ఫిబ్రవరి10బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్ కు బెదిరింపులు వచ్చాయి. వాట్సప్ వాయిస్ నోట్ ద్వారా ఓ దుండగుడు ఆయన్ను బెదిరించాడు. నటుడి నుంచి రూ. కోట్లు డిమాండ్ చేశాడు. ఈ విషయాన్ని ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసుల దృష్టికి రణ్‌వీర్ తీసుకెళ్లడంతో విచారణ మొదలుపెట్టినట్లు సమాచారం. బెదిరింపుల నేపథ్యంలో రణ్‌వీర్ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. జుహు (ముంబయి)లోని బాలీవుడ్ డైరెక్టర్ రోహిత్ శెట్టి నివాసం వద్ద ఇటీవల కాల్పులు జరిగాయి. ఈ ఘటన చోటుచేసుకున్న పది రోజుల్లోనే రణ్‌వీర్‌కు బెదిరింపులు రావడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రణ్‌వీర్ లేటెస్ట్ మూవీ 'ధురంధర్' రూ.1300 కోట్ల కలెక్షన్లతో రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే.

## మున్సిపల్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సురివి యాదయ్య గౌడ్, పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి సదానంద్ తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో అధికార పార్టీకి చెందిన ఒక మంత్రి గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, ట్రెజరీ అధికారులు, నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేశారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇది అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని వారు మండిపడ్డారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. వన్ టౌన్ మరియు రూరల్ సీఐలు కాంగ్రెస్ నాయకులు పంచుతున్న మద్యం, డబ్బుకు రక్షణ కల్పిస్తూ..ప్రచారం చేసుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు పోలీసుల అండతో ప్రతిపక్ష పార్టీల ఓటర్లను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలకు అవకాశం లేకుండా చేస్తున్నారని కమిషన్‌కు వివరించారు. ఎన్నికల విధుల్లో పక్షపాతంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులను వెంటనే బదిలీ చేయాలి. క్షేత్రస్థాయిలో వీడియో ఫుటేజీలను పరిశీలించి, అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

## అర్జున్ టెండూల్కర్ వివాహం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10:క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ పెళ్లికి కుటుంబంతో కలసి ప్రధానిని కలసి ఆహ్వానం అందించారు. తన స్నేహితురాలు సానియా చందోక్‌ను అతడు వివాహం చేసుకోబోతున్నాడు. మార్చి 5న ముంబైలో వీరి పెళ్లి జరగనుంది. ఈ నేపథ్యంలో సచిన్ తన కుటుంబంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మంగళవారం కలిశారు. అర్జున్ టెండూల్కర్- సానియా చందోక్ వివాహానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలను సచిన్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హోంమంత్రి అమిత్ షా, విపక్ష నేత రాహుల్‌ను కూడా కలసి ఆహ్వానాలను అందచేశారు.
ఈ భేటీలో అర్జున్‌తో పాటు సచిన్ భార్య అంజలి, కుమార్తె సారా కూడా పాల్గొన్నారు. ముంబైకి చెందిన వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలే సానియా. ఆమె కూడా



వ్యాపారవేత్త. ముంబైలో మిస్టర్ పాస్ పెట్ స్పా సంస్థను నడుపుతోంది. చాలా ఏళ్ల నుంచి సచిన్ కుమార్తె సారాతో సానియాకు అనుబంధం ఉంది. దేశవాళీ క్రికెట్‌లో తనదైన ముద్ర వేస్తున్న అర్జున్ టెండూల్కర్ ఇటీవల ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ నుంచి లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ ద్వారా మారిన సంగతి తెలిసిందే. గోవా తరఫున ఆడుతున్న అర్జున్ ఫాస్ట్ బౌలర్‌గా, లోయర్ ఆర్డర్ బ్యాటర్‌గా రాణిస్తున్నాడు. 2022లో రంజీ ట్రోఫీలో గోవా తరఫున అరంగేట్రంలోనే శతకం బాదడం విశేషం. తొలి ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లోనే సెంచరీ సాధించిన తన తండ్రి సచిన్ ఘనతను అర్జున్ తిరిగరాశాడు.

## పట్టాలపై తలపెట్టి టెక్కీ ఆత్మహత్య

హైదరాబాద్,ఫిబ్రవరి10: రైలు పట్టాలపై తల పెట్టి ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఖైరతాబాద్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్‌కు చెందిన వై.తరుణ్ (30) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఇతనికి 2017లో హైదరాబాద్‌కు చెందిన ప్రసన్నతో వివాహమైంది. ఈ దంపతులకు మూడేళ్ల కుమార్తె ఉంది. నగరంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ భార్యతో కలిసి అత్తారింటికి సమీపంలోని అద్దె ఇంట్లో ఉంటున్నారు. తరుణ్ మానసిక స్థితి సరిగా లేకపోవడంతో ఏడాది నుంచి చికిత్స తీసుకుంటున్నాడు. మధ్యాహ్నం సమయంలో ఖైరతాబాద్ రైల్వే గేటు సమీపంలో పట్టాలపై కనిపించడంతో విధుల్లో ఉన్న గేట్ మెన్ బయటకు పంపించారు. ఆ సమయంలో నాంపల్లి వైపు వెళ్తున్న రైలు ఢీకొనడంతో తల, మొండెం వేరయ్యాయి. అప్పటికే అతని పక్కన ఉన్న ఫోన్ రింగ్ అవుతోంది. పోలీసులు ఫోన్ లిఫ్ట్ చేసి మాట్లాడగా.. మృతుడి వివరాలు తెలిశాయి.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీజీవో ముందుంటుంది

## టీజీవో డైరీ--2026 ఆవిష్కరణ కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాసరావు టీజీవో సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు




భద్రాచలం, ఫిబ్రవరి 10,నవతరం: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీ జీ ఓ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డైరీ--2026 ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం రాత్రి భద్రాచలం హరిత హోటల్‌లో జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అతిథులు, ఆహ్వానితులను ఆకట్టుకుంది. వారి ప్రతిభను అభినందిస్తూ ముఖ్య అతిథి చిన్నారులకు శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి ప్రశంసించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ సమర్థవంతమైన పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని విభాగాల గెజిటెడ్ అధికారులు తమ వృత్తిపరమైన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ, టీజీవో అసోసియేషన్‌కు బలమైన వెన్నుదన్నుగా నిలుస్తున్నారని అన్నారు. అలాగే అసోసియేషన్‌ను మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు జిల్లా కార్యవర్గం చురుకైన పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు, టీజీఈజేఏసీ సెక్రటరీ జనరల్, డైనమిక్ లీడర్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక బకాయిలను ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తున్నదని తెలిపారు. మెడికల్ బిల్స్, సప్లిమెంటరీ బిల్స్‌ను పెండింగ్ లేకుండా క్లియర్ చేస్తున్నదని, అలాగే సరెండర్ లీవ్స్, గ్రాట్యుటీ, పెన్షనర్స్ బెనిఫిట్స్ వంటి అంశాలను ప్రస్తుతం నెలకు విడుదల చేస్తున్న రూ.750 కోట్లను రూ.1500 కోట్లకు పెంచి వీలైనంత త్వరగా పూర్తిగా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీజీఈజేఏసీ ద్వారా డిమాండ్ చేసినట్లు వెల్లడించారు. ఉద్యోగుల హెల్త్ కార్డు అమలుపై ప్రభుత్వం అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నదని, అలాగే పీఆర్‌సీ అమలు కోసం కూడా తీవ్రంగా కృషి జరుగుతున్నదని తెలిపారు.

డిపార్ట్మెంట్ వారిగా ఉన్న సమస్యల్లో ఇప్పటికే అనేక వాటిని పరిష్కరించినట్లు, ముఖ్యంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీలను నిర్వహించి అనేక విభాగాల్లో ప్రమోషన్లు సాధించామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో కొంత జాప్యం జరిగిందని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మిగిలిన సమస్యలను టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గెజిటెడ్ అధికారుల కోసం ప్రత్యేక కార్యాలయ భవనం, భద్రాచలంలో దేవస్థానానికి విచ్చేసే అధికారుల సౌకర్యార్థం గెస్ట్ హౌస్ ఏర్పాటు చేయాలని సూచించారు. శ్రీరామనవమి, ముక్కోటి వంటి ముఖ్యమైన సందర్భాలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే అధికారులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ దిశగా జిల్లా కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. అనంతరం టీజీవో సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మరియు ఇతర అతిథుల చేతుల మీదుగా టీజీవో డైరీ--2026ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి. మహేష్ కార్యదర్శి నివేదికను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి, అసోసియేట్ అధ్యక్షులు బి. దస్రు, కోశాధికారి జె. తిరుపతి, ఖమ్మం టీజీవో నాయకులు రాంబాబు, డా. విజయ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు బి. సులోచన రాణి, కన్వీనర్ ఎం. రాణి, సెంట్రల్ అసోసియేషన్ మహిళా విభాగం అసోసియేట్ సెక్రటరీ పి. నీరజ, కార్యవర్గ సభ్యులు శేషు ప్రసాద్, జిల్లా అసోసియేషన్ ఆఫీస్ బేరర్స్ కె. జమలా రెడ్డి, ఆర్. రాజి రెడ్డి, ఎన్. తిరుమలేష్, ధనియాల వెంకటేశ్వర్లు, చంద్రమోహన్,

బండి వెంకటేశ్వర్లు, కే.ఎస్.ఎన్. మూర్తి, లక్ష్మణ్ రావు, నందికొండ వెంకన్న, నరేందర్, వై. సురేందర్ రెడ్డి, నాగరాజు, రమేష్, ఎన్. కనక దుర్గ, పోలవరపు పద్మ, గుప్త, రాజు, డా. ఆనంద రావు, దినేష్ కుమార్, తార, పోచాలరావు, గరుడాచలం తదితరులు, వివిధ డిపార్ట్మెంట్ల ఫోరం అధ్యక్షులు, కార్యదర్శులు, గెజిటెడ్ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో..సైబరాబాద్ సీపీ దిశానిర్దేశం




హైదరాబాద్, నవతరం: మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సంబంధించి ఈరోజు మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిఎన్ఆర్ కన్వెన్షన్ లో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., ఎల్లంపేట, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపల్ ఎన్నికల బందోబస్తు నిర్వర్తించే సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఎల్లంపేట, అలియాబాద్ మున్సిపాలిటీల్లోని డబిల్ పూర్ డిస్ట్రిబ్యూషన్ ఄ కౌంటింగ్ కేంద్రాన్ని, డబిల్ పూర్ లోని ఎన్నికలు జరిగే కేంద్రాలను తనిఖీ చేశారు. ఎన్నికలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన సూచనలు చేశారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పోలింగ్ పూర్తయ్యే వరకు, పోలైన బ్యాలట్ బాక్సులు/ఈవీఎంలను సెక్టార్ మేజిస్ట్రేట్ స్వీకరించే వరకూ విధి స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి వెళ్లకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలలో పురుషులు, మహిళల కోసం వేర్వేరు క్యూలను సక్రమంగా ఏర్పాటు చేసి, ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెల్ ఫోన్లు, నీటి బాటిళ్లు, ఇంక్ బాటిళ్లు లేదా ఎలాంటి దహనశీల పదార్థాలు పోలింగ్ స్టేషన్‌లోకి అనుమతించరాదన్నారు. ఓటర్లతో మర్యాదపూర్వకంగా మెలగాలని, ప్రజాస్వామ్య వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. అలాగే రూట్ మొబైల్ ఆఫీసర్, ఞ=ఞ, ఞూ, స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ, చట్టం, శాంతిభద్రతలకు సంబంధించిన ఏ పరిస్థితి ఏర్పడినా వెంటనే రూట్ మొబైల్ ఆఫీసర్‌కు, పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాల్సిందిగా తెలిపారు. అదేవిధంగా, నిషేధాజ్ఞలు (సెక్షన్ 163), మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి కుత్బుల్లాపూర్ ఇన్చార్జి డిసిపి సాయి మనోహర్, కుత్బుల్లాపూర్ ఏడీసీపీ పురుషోత్తమ, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

# మారుతీ కార్ల సర్వీస్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

### భారీగా దగ్ధమైన కార్లు...పెద్ద ఎత్తున నష్టం

హైదరాబాద్,ఫిబ్రవరి10: హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రముఖ కార్ల కంపెనీ సర్వీస్ సెంటర్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పలు కార్లు దగ్ధమయ్యాయి. రాజేంద్రనగర్ మారుతీ సుజుకీ సర్వీస్ సెంటర్‌లో ఈ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. భారీ అగ్ని ప్రమాదం కారణంగా పరిసరాల్లో దట్టమైన పొగ అలుముకుంది. ప్రమాదంలో పలు కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, మంటలను ఆర్పేశారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని, రెండు ÷ర్ ఇంజిన్లతో మంటలను ఆర్పేశారు. ప్రమాదంలో ఆ ఎ÷-లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి.




# సి.ఎం. కప్‌లో దిలావర్‌పూర్ విద్యార్థుల ప్రభంజనం

## రాష్ట్ర స్థాయికి ఐదుగురు ఎంపిక



నిర్మల్ ఫిబ్రవరి 10
?నిర్మల్ జిల్లా స్థాయి సి.ఎం. కప్ క్రీడల్లో దిలావర్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్ విభాగంలో ఏ. మణితేజ, ఆర్. సిద్దు, ఏ. చరణ్‌లు పరుగు పందెం మరియు లాంగ్ జంప్‌లో సత్తా చాటగా, కబడ్డీ విభాగంలో వి. నవనీత, ఎం. మనోరంజిని రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను ఎంఈఓ మరియు ప్రధానోపాధ్యాయులు పి. సదానందం, వ్యాయామ ఉపాధ్యాయుడు అంబాజీ అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వల్ల భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# దీక్షా కళాశాలలో అంబరాన్నంటిన వీడ్కోలు సంబరాలు




నిర్మల్ ఫిబ్రవరి 10నిర్మల్ పట్టణం లోని దీక్షా జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కో లు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ సిహెచ్. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ అలరించాయి. కళాశాల డైరెక్టర్ ప్రమోదరావు విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని ఆశీర్వదించగా, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు ఒకరికొకరు జ్ఞాపికలు అందజేసుకుంటూ శు భాకాంక్షలు తెలుపుకున్నారు.

# అన్‌మాన్ కార్మికుల సమస్యలపై సీఎండీ వరుణ్ రెడ్డికి విన్నపం



నిర్మల్ ఫిబ్రవరి 10 తెలంగాణ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అన్‌మాన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్మిక ప్రతినిధుల బృందం విద్యుత్ శాఖ సీఎండీ వరుణ్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. కార్మికుల ఉపాధి భద్రత, పెండింగ్ వేతనాలు, రక్షణ చర్యలు మరియు సేవా నిబంధనల వంటి కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సీఎండీ సానుకూలంగా స్పందిస్తూ, కార్మికుల సంక్షేమం కోసం త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల ప్రతినిధులు అమ్రేష్, సమీ, రాజేశ్వర్, పాండు, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# చాత్తదా శ్రీ వైష్ణవ సంఘం బైంసా డివిజన్ అధ్యక్షుడిగా రామానుజ స్వామి

లోకేశ్వరం, ఫిబ్రవరి 1లంగా వెన్నెల వాక్కు)నిర్మల్ జిల్లా లోకేశ్వరం



మండలం నగర్‌లో చాత్తదా శ్రీ వైష్ణవ సంఘం బైంసా డివిజన్‌కు రెండో సంవత్సరానికి సంబంధించిన సంఘ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ ఎన్నికలు నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వక్కుళాభరణం మధుసూదన్, జిల్లా డివిజన్ అధ్యక్షుడు దాస్యం కృష్ణస్వామి ఆధ్వర్యంలో జరిగాయి. బైంసా డివిజన్ అధ్యక్షుడిగా పేరంబుదూర్ రామానుజ స్వామి, ఉపాధ్యక్షుడిగా పేరంబుదూర్ నరసింహ స్వామి, జనరల్ సెక్రటరీగా వక్కుళాభరణం వేణుగోపాల్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి సంబంధించిన చాత్తదా శ్రీ వైష్ణవ సంఘ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సంఘ సభ్యులంతా ఐక్యంగా పనిచేస్తూ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు రామానుజ స్వామి, నరసింహ స్వామి, వేణుగోపాల్, లక్ష్మీ, గీతతో పాటు లోకేశ్వర మండలానికి చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.



# చరిత్ర సృష్టించిన స్కాట్లాండ్

## ఇటలీపై 207 పరుగుల భారీ స్కోర్

టీ20 వరల్డ్?కప్?లో అనూహ్యంగా అవకాశం దక్కించుకున్న పసికూన స్కాట్లాండ్ చరిత్ర సృష్టించింది. సోమవారం ఇటలీతో జరిగిన మ్యాచ్?లో స్కాట్లాండ్? 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్?కప్ చరిత్రలో అరుదైన ఘనత సాధించింది. అదీనూ తాము ఈ టోర్నీలో ఆడిన రెండో మ్యాచ్?లోనే ఈ రికార్డు కొట్టడం విశేషం. మరి ఆ రికార్డ్ ఏంటంటే? ఈ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ బ్యాటర్లు ధనాధన్ ఇన్నింగ్స్?తో రెచ్చిపోయారు. ఓపెనర్ జార్జ్ మున్సీ (84 పరుగులు), బ్రెండన్ మెక్?ముల్లెన్ (41 పరుగులు, 18 బంతుల్లోనే), మైకెల్ లీస్క్ (22 పరుగులు, 5 బంతుల్లోనే) రఫ్ఫాడించారు. మిచెల్ జోన్స్ (37 పరుగులు) రాణించాడు. స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్?కప్?లో 200ం పరుగులు చేసిన తొలి అసోసియేట్ టీమ్ (టెస్టు హోదా లేని జట్టు)గా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే యూఎస్?ఏ (197-3) రికార్డ్?ను బ్రేక్ చేసింది. 2024లో కెనడాపై యూఎస్?ఏ 197-3 స్కోర్ చేసింది. ఈ మ్యాచ్?కు ముందు ఇదే టీ20 వరల్డ్?కప్?లో అసోసియేట్ టీమ్ చేసిన అత్యధిక స్కోర్?గా ఉంది. తాజాగా ఆ రికార్డ్?ను స్కాట్లాండ్ బ్రేక్ చేసింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, స్కాట్లాండ్? 73 పరుగుల భారీ తేడాతో నెగ్గి ఈ టోర్నీలో బోణీ కొట్టింది. 208 పరుగుల ఛేదనలో ఇటలీ 16.4 ఓవర్లలో 134 పరుగులు చేసింది. ఛేదనలో తొలి బంతికే ఓపెనర్ జస్టిన్ మోస్కా (0) లీస్క్ బౌలింగ్?లో ఔట్ అయ్యాడు. బెన్ మానేటి (52 పరుగులు) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. హ్యారీ మానేటి (37 పరుగులు), జేజే స్మిత్ (22 పరుగులు) రాణించినా మాత్రమే రాణించారు. అయితే 12 ఓవర్లు ముగిసేసరికి ఇటలీ 114-3తో పటిష్ఠంగానే నిలిచింది.కానీ, ఆ తర్వాతే అసలు ఆట మొదలైంది.



# నెట్టింట వైరల్‌గా మారిన డుప్లెసిస్ వీడియో

సౌతాఫ్రికా దిగ్గజ క్రికెటర్ ఫాఫ్ డుప్లెసిస్‌కు సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఓ మ్యాచ్ టాస్ సందర్భంగా అతను చేసిన వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. జట్టులోని ఓ ఆటగాడు మ్యాచ్‌కు దూరమయ్యాడని చెప్పిన ఫాఫ్ డుప్లెసిస్.. సదరు ప్లేయర్ తన చెల్లితో పడుకున్నాడని, వారికి మ్యాచ్‌కు ఒక రోజు ముందే పెళ్లయ్యిందని చెప్పాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి.అయితే ఈ ఘటన 7 ఏళ్ల క్రితం చోటు చేసుకోగా.. ఆ వీడియో మళ్లీ వైరల్‌గా మారింది. ఈ సంఘటన 2019లో సౌతాఫ్రికాలో జరిగిన 'ఎంజాన్సీ సూపర్ లీగ్' చోటు చేసుకుంది. ఈ టోర్నీలో పార్ల్ రాక్స్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్న ఫాఫ్ డు ప్లెస్సిస్.. టాస్ సమయంలో తన జట్టులోని మార్పుల గురించి వివరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశాడు. తుది జట్టులో ఏమైనా మార్పులు ఉన్నాయా? అని హోస్ట్ ప్రశ్నించగా.. ఒక మార్పు జరిగిందని, హార్డస్ విల్జోన్ ఆడటం లేదని చెప్పాడు. అతను తన చెల్లితో బెడ్‌పై రెస్ట్ తీసుకుంటున్నాడని, వారికి నిన్ననే పెళ్లి అయ్యిందని చెప్పాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి. ఈ వీడియోను తాజాగా ప్రముఖ అంపైర్ రిచర్డ్ కెటిల్‌బరో పేరిట ఉన్న ఓ ట్విటర్ అకౌంట్‌లో షేర్ చేశారు. దాంతో వైరల్‌గా మారింది. ఫాఫ్ డుప్లెసిస్ చాలా ఓపెన్‌గా మాట్లాడాడని, అదే ఓ భారత ఆటగాడు ఇలా మాట్లాడి ఉంటే అతని కెరీర్ క్లోజ్ అయ్యేదని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ అయిన హార్డస్ విల్జోన్.. ఫాఫ్ డుప్లెసిస్ సొంత సోదరి అయిన రెమీ రీనో ను వివాహం చేసుకున్నాడు. సౌతాఫ్రికా రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ అయిన హార్డస్ విల్జోన్.. ఆ జట్టు తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడాడు.

# బ్రెట్ లీ తొలి హ్యాట్రిక్ వెరీ వెరీ స్పెషల్



పొట్టి ప్రపంచ కప్ 2026 ఇదివరకే మొదలైంది. తొలి రెండు రోజుల్లోనే హ్యాట్రిక్ వికెట్ ఫీట్ సైతం నమోదైంది. ఈసారి టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొన్నాయి. 5 జట్లను ఓ గ్రూపుగా, మొత్తం 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. లీగ్ దశలో, ప్రతి గ్రూప్ నుండి 2 టీమ్స్ సూపర్-8కి చేరుకుంటాయి. ఆ తర్వాత నాకౌట్ మ్యాచ్‌లు జరుగుతాయి. టీ20 ఫార్మాట్ బౌలర్లకు చాలా కష్టమైనది. బ్యాటర్లకు కలిసొచ్చే ఫార్మాట్ అని చెబుతుంటారు. కానీ ఈ పొట్టి పార్మాట్ వరల్డ్ కప్‌లోనూ అద్భుతాలు చేసి చూపించారు.

టీ20 ప్రపంచ కప్‌లో కొంతమంది బౌలర్లు హ్యాట్రిక్ వికెట్ ఫీట్ సాధించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందు, టీ20 ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ 8 మంది బౌలర్లు హ్యాట్రిక్ సాధించారు. ఇటీవల వెస్టిండీస్ కు చెందిన పేసర్ రొమారియో షెఫర్డ్ సైతం హ్యాట్రిక్ ఫీట్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ చరిత్రలో హ్యాట్రిక్ సాధించిన మొదటి బౌలర్ బ్రెట్ లీ. ఆస్ట్రేలియా మాజీ దిగ్గజ బౌలర్ బ్రెట్ లీ 2007లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. బ్రెట్ లీ తర్వాత, టీ20 ప్రపంచ కప్‌లో 14 సంవత్సరాల తర్వాత ఐర్లాండ్ ఆటగాడు కర్టిస్ క్యాంఫర్ హ్యాట్రిక్ వికెట్లు తీశాడు. క్యాంఫర్ 2021 టీ20 ప్రపంచ కప్‌లో నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ రికార్డు సాధించాడు. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో హ్యాట్రిక్ సాధించిన రెండవ బౌలర్‌గా కర్టిస్ క్యాంఫర్ నిలిచాడు. శ్రీలంక ఆల్ రౌండర్ వనిందు హసరంగా 2021 ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ సాధించాడు. హసరంగా ఈ ఫీట్‌ను దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో సాధించాడు. ఇది పొట్టి ప్రపంచ కప్ చరిత్రలో మూడవ హ్యాట్రిక్. అదే ఏడాది ప్రపంచ కప్ లో దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడా కూడా హ్యాట్రిక్ సాధించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సఫారీ పేసర్ రబాడ ఈ ఫీట్



సాధించాడు. ప్రపంచ కప్‌లో ఇది నాల్గవ హ్యాట్రిక్ వికెట్ ఫీట్. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కి చెందిన కార్తీక్ మయప్పన్ ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ సాధించిన ఐదవ బౌలర్. మయప్పన్ ప్రపంచ కప్ 2022లో ఈ ఫీట్‌ను సాధించాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో హ్యాట్రిక్ సాధించి చరిత్ర సృష్టించాడు. 2022లో ఐర్లాండ్ ఫాస్ట్ బౌలర్ జోష్ లిటిల్ హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టాడు.

# కోలుకుంటున్న బుమ్రా, అభిషేక్ శర్మ

టీ20 వరల్డ్ కప్ 2026ను టీమిండియా విజయంతో ప్రారంభించింది. అయితే అతికష్టమ్మీద తొలి మ్యాచులో అమెరికాపై భారత జట్టు 29 పరుగుల తేడాతో నెగ్గిందని తెలిసిందే. అయితే నమీబియాతో మ్యాచ్‌కు ముందు టీమిండియాకు ఓ సవాల్ ఎదురైంది. తరువాత మ్యాచ్‌లో గత మ్యాచ్ స్టార్ కు అవకాశం దక్కపోవచ్చు. మహమ్మద్ సిరాజ్ తరువాత మ్యాచ్ ఆడే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అభిషేక్ శర్మ ఆరోగ్యం కూడా బాగాలేదని, మరోవైపు జస్ప్రీత్ బుమ్రా కూడా అనారోగ్యం కారణంగానే తొలి మ్యాచ్ ఆడలేదని తెలిసిందే. భారత క్రికెట్ జట్టు లో వరుస విజయాలు సాధిస్తున్న జట్టుగా నిలిచింది. గత వరల్డ్ కప్ లో ఒక్క ఓటమి కూడా లేకుండా రోహిత్ శర్మ జట్టుకు ట్రోఫీని అందించాడు. ఈ వరల్డ్ కప్ తొలి మ్యాచులో భారత బ్యాటర్లు అమెరికా బౌలర్లను ఎదుర్కోలేక ఇబ్బంది పడ్డారు. అయితే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను మినహాయిస్తే, మరే ఇతర బ్యాటర్ అంతగా రాణించలేదు. అభిషేక్ శర్మ, శివమ్ దూబే గోల్డెన్ డక్ కాగా, అభిషేక్ ఆ తర్వాత ఫీల్డింగ్ చేయడానికి కూడా ఫీల్డ్ లోకి దిగలేదు. అభిషేక్ ఇంకా పూర్తిగా కోలుకోలేదని అతడికి కడుపునొప్పి, అస్వస్థత అని సూర్యకుమార్ ధృవీకరించాడు.

వాతావరణం కారణంగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు జ్వరంతో బాధ పడుతున్నాడు. మరోవైపు అభిషేక్ పరిస్థితి దాదాపు అంతేనని సూర్యకుమార్ చెప్పాడు. అయితే, అభిషేక్‌కు కడుపు నొప్పి ఉందని, నెక్స్ట్ మ్యాచ్ నమీబియాతో బరిలోకి దిగుతాడని సిరాజ్ తెలిపాడు. అంతా బాగానే ఉంది, కడుపు నొప్పి, స్వల్ప అస్వస్థత కారణంగా ఫీల్డింగ్ చేయడానికి రాలేదని తెలిపాడు. నమీబియాతో జరిగే మ్యాచ్‌లో సిరాజ్ జట్టు నుంచి బయటకు వెళ్లనున్నాడు.

వాషింగ్టన్ సుందర్ ఢిల్లీలో టీమిండియాతో చేరతాడని సూర్యకుమార్ తెలిపాడు. భారత్ తమ నెక్స్ట్ మ్యాచ్ గురువారం, ఫిబ్రవరి 12న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆడనుంది. జస్ప్రీత్ బుమ్రా కోలుకుని తిరిగి జట్టుతో చేరే అవకాశం ఉంది.



# ఒమన్‌పై జింబాబ్వే విజయం





టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా శ్రీలంకలోని కొలంబో వేదికగా సోమవారం జరిగిన జింబాబ్వే-- ఒమన్ మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు అద్భుత ప్రదర్శనతో ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలింగ్‌లో కట్టుదిట్టమైన ప్రదర్శన, బ్యాటింగ్‌లో ధాటైన ఆటతో ప్రత్యర్థిని చిత్తుగా ఓడించి కీలక పాయింట్లు దక్కించుకుంది. టాస్ గెలిచిన జింబాబ్వే కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో ఒమన్ జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. అయితే ప్రారంభం నుంచే జింబాబ్వే బౌలర్లు ఒత్తిడి పెంచడంతో ఒమన్ బ్యాటింగ్ పూర్తిగా కుదేలైంది. పవర్‌ప్లేలోనే వికెట్లు వరుసగా పడిపోవడంతో స్కోరు బోర్డు నెమ్మదించింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు పెద్దగా రాణించలేక సింగిల్ డిజిట్ స్కోర్లకే వెనుదిరగడంతో జట్టు కష్టాల్లో పడింది.అమీర్ ఖలీమ్ (5), జతీందర్ సింగ్ (5), హమ్మద్ మీర్జా (0), కరణ్ సోనావాలే (0), వసీమ్ అలీ (3) వరుసగా ఔటవడంతో ఒమన్ 30 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో వినాయక్ శుక్లా మాత్రం ఓ వైపు నిలబడి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. అతడు 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. సుఫ్యాన్ మెహమూద్ 25 పరుగులు, నదీమ్ ఖాన్ 20 పరుగులు చేయడంతో కొంతమేర స్కోరు పెరిగింది. వినాయక్ శుక్లా-- సుఫ్యాన్ మెహమూద్ జంట ఆరో వికెట్‌కు విలువైన భాగస్వామ్యం నెలకొల్పినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో ఒమన్ జట్టు 19.5 ఓవర్లలో 103 పరుగులకే ఆలౌటైంది.జింబాబ్వే బౌలింగ్ విభాగంలో రిచర్డ్ నగరవ, బ్లెస్సింగ్ ముజరబానీ, బ్రాడ్ ఎవాన్స్ అద్భుతంగా బౌలింగ్ చేసి తలో మూడు వికెట్లు పడగొట్టారు. సికందర్ రజా ఒక వికెట్ సాధించాడు. కట్టుదిట్టమైన లైన్ అండ్ లెంగ్త్‌తో ఒమన్ బ్యాటర్లను పూర్తిగా అదుపులో ఉంచారు. 104 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. ఓపెనర్లు వేగంగా పరుగులు రాబట్టి ఒమన్ బౌలర్లపై ఒత్తిడి తెచ్చారు. తక్కువ లక్ష్యం కావడంతో ఎలాంటి రిస్క్ లేకుండా ప్లాన్ ప్రకారం బ్యాటింగ్ చేశారు.బ్రియాన్ బెన్నెట్ చక్కటి టైమింగ్‌తో షాట్లు ఆడుతూ స్కోరు వేగాన్ని పెంచాడు. అతడు 48 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. మరోవైపు బ్రెండన్ టేలర్ 31 పరుగులతో మంచి సహకారం అందించాడు. మధ్యలో రెండు వికెట్లు కోల్పోయినా మ్యాచ్‌పై ఎక్కడా ఒత్తిడి కనిపించలేదు. కేవలం 13.3 ఓవర్లలోనే 2 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసి జింబాబ్వే విజయం సాధించింది. వేగవంతమైన ఛేజ్‌తో నెట్ రన్ రేట్ కూడా మెరుగుపరుచుకుంది.మొత్తంగా ఈ మ్యాచ్‌లో జింబాబ్వే అన్ని విభాగాల్లో ఆధిపత్యం చాటింది. బౌలర్లు

## సంపాదకీయం

# ఎన్నికలంటే.... డబ్బునోళ్ల దందా !

ఎన్నికల్లో ప్రలోభాల పర్వంతో తెలంగాణ పల్లెల నుంచి పట్టణాల దాకా మత్తులో జోగుతున్నాయి. మొన్నటి కి మొన్న పంచాయితీ పోరు ముగిసింది. ఇప్పుడు పట్టణపోరు జరుగుతోంది. డబ్బున్న అభ్యర్థులదే హవా. డబ్బులు లేని అభ్యర్థులను ప్రజలు చూసీచూడనట్లుగా ఉంటున్నారు. అతను ఎందుకు ఖర్చు పెడుతున్నాడో అర్థం చేసుకోవడం లేదు. ఎందుకు ప్రలోభ పెడుతున్నాడో గ్రహించడం లేదు. ఇప్పుడు పెట్టిన డబ్బు రేపు ప్రతి చిన్న పనికీ ముక్కుపిండి వసూలు చేస్తాడని గుర్తించడం లేదు. ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ నాయకులకన్నా ప్రజలకు ఎక్కువ సంతోషంగా ఉంది. పండగ చేసుకుంటున్నారు. ఇంట్లో వంటావార్పులు అంతంత మాత్రమే. రోజుకు ఎవరో ఒకరు రావడం సాయంత్రానికి దావత్ ఇవ్వడం పరిపాటిగా మారింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గత వారం రోజులుగా ఇదే తంతు సాగింది. చివరకు బుధవారం ఎన్నికలు ఉండగా సాయంత్రం కూడా దావత్‌లకు టైమ్ కేటాయించారు. తాగుడు అలవాటు ఉన్నవారికి తాగినంత...తిండి అలవాటున్న వారికి తిన్నంత అన్న లెక్కన సాగడం ప్రజాస్వామ్య పరిహాసాని కి ఎన్నికలు పరాకాష్టగా నిలుస్తున్నాయి. సోమవారం సాయంత్రం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ప్రలోభాలకు తెర లేచింది. మద్యం, మాంసంతో పాటు ఇతరత్రా కానుకల పంపిణీ ప్రారంభమైంది. పది రోజుల పాటు హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. ఆ వెంటనే కొందరు అభ్యర్థులు ఓటర్లపై తాయిలాలు వెదజల్లడం ప్రారంభించారు. కొన్నిచోట్ల ఓ పార్టీ నేతలు ఇంటింటికీ చికెన్ పొట్లాలు పంపించారు. మరో అభ్యర్థి తన వార్డు పరిధిలోని ఓటర్లకు హారతి ప్లళెం పంపిణీ చేసారు. నామినేషన్ల పర్వం ముగిసిన వెంటనే ప్రధాన పార్టీలు రంగంలోకి దిగాయి. దాదాపు పది రోజుల పాటు ప్రచారంతో హోరెత్తించాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. పట్టణాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. వందల మందిని వెంటేసుకుని గల్లీగల్లీ చుట్టేశారు. పార్టీల నేతలు వార్డుల వారీగా బాధ్యతలు పంచుకుని ఇంటింటికీ తిరిగారు. ప్రచార పర్వం ముగియడంతో అన్ని పార్టీల నేతలు ప్రలోభాలకు తెర లేపారు. ఉదయమే పోలింగ్‌కు సమయం దగ్గర పడడంతో విచ్చలవిడిగా తాయిలాలు వెదజల్లాయి. చికెన్ వద్దు అన్నవారికి అరకిలో మటన్‌ను పంపించారు. గత రెండ్రోజులుగా మద్యం సీసాలు, కూల్‌డ్రింక్‌లు సరఫరా చేశారు. వీటికి అదనంగా రాత్రిపూట డబ్బుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ప్రజలు చెవులు కొరుక్కున్నారు. ఒక్కో ఓటుకు రూ.1500 నుంచి రూ.3 వేలు ఇచ్చినట్లు సమాచారం. కొన్ని పట్టణాల్లో ఖరీదు కూడా పెంచారు. డివిజన్లు, వార్డుల్లో మద్యం ఏరులై పారుతుండగా, మరోపక్క డబ్బుల పంపకాలు జోరందుకున్నాయి. ఇక, ప్రత్యర్థి ఎంత పంచుతున్నాడు.. అని అంచనా వేస్తూ అంతకుమించి ఓటర్లను ఇవ్వటానికి ఎత్తులు వేయడంలో అభ్యర్థులు తలమునకల య్యారు. ఇలా యథేచ్ఛగా పంపకాలు జరుగుతున్నప్పటికీ అధికారుల దృష్టిలో మాత్రం పడలేదు. అయితే పరస్పరం ఆయా పార్టీల వారు మా÷-తరం ఆరోపణలు చేసుకున్నారు. ఫలానా పార్టీవారు డబ్బులు పంచుతున్నారంటూ నిందలు వేసారు. స్థానిక నేతల అండతో విచ్చలవిడిగా మద్యం, డబ్బులను పంపిణీ చేస్తుంటే, పోలీసులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తయితే...ప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసుకుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతున్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. మొత్తంగా మునిసిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గెలుపు టెన్షన్‌తో పాటు చైర్మన్ సీటు దక్కుతుందా అనే ఉత్కంఠలో ఉన్నారు. ప్రధాన పార్టీలు చైర్మన్ అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల ప్రచారంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో పురపాలికల్లో చైర్మన్ సీటుపై ఆశతో ఆశావహులు భారీగా ఖర్చు పెట్టారు. తన గెలుపుతో పాటు తన పార్టీకి చెందిన వార్డు సభ్యుల గెలుపుకు కూడా వారి భుజస్కంధాలపై వేసుకున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఆశావహులు అన్నితామై వ్యవహరించారు. అయితే ఇన్నీ చేసిన చివరికి పార్టీకి మెజార్టీ సీట్లు వస్తాయా..? తానే పార్టీ అభ్యర్థిని అవుతానా అనే టెన్షన్‌లో ఆశావహులు ఉన్నారు. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎత్తులు, పైఎత్తులు పూర్తయ్యాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారాఓ చూడాలి. గత సర్పంచ్ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓటేయలేదని నిలదీసారు.

# తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్
భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత
మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా

హైదరాబాద్,ఫిబ్రవరి10: తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ పక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉతంఠకు తెరపడనున్నది. జిల్లాలవా–రీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు.బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్టిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు




రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అకడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గు ర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ పక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై సమీక్షించారు. ఎన్నికలు

# ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన



మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య ఘటనకు కాంగ్రెస్ కారణమని మండిపడ్డ బిజెపి...
పార్లమెంటులో ప్రస్తావించిన కిషన్ రెడ్డి, లక్ష్మణ్
డిజిపి ఆఫీస్ ముట్టడికి బిజెపి శ్రేణుల యత్నంతో ఉద్రిక్తత

హైదరాబాద్,ఫిబ్రవరి10 : ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా ముగిసి..ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ ఆరోవార్డు నుంచి పోటీ చేస్తున్నఎరుకలి మహాదేవప్ ఆత్మహత్య సంచలనం కలిగించింది. ఇందుకు నిరసనగా బిజెపి భగ్గుమంది. ప్రత్యర్థుల వేధింపుల వల్లనే మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించింది. సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ కిడ్నాప్‌లకు, బెదరింపులకు పాల్పడిందని ఆరోపిస్తూ...నిరసనగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ కార్యాలయం ముందు భారీగా పోలీసులు భారీగా మోహరించారు. ఇకపోతే లోక్‌సభలో కిషన్ రెడ్డి, రాజ్యసభలో డాక్టర్ లక్ష్మణ్ ఈ అంశాన్ని లేవనెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి బెదరింపులకు పాల్పడుతున్నారని, ప్రత్యర్థులు భయంతో వణికేలా చేస్తున్నారని రాజ్యసభలో లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని లోక్‌సభలో కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇక హైదరాబాద్‌లో డిజిపి ఆఫీస్ ముందు బిజెపి ఆందోళనకు దిగింది. మహదేవప్ప మృతితో బిజెపి శ్రేణులు భారీగా తరలివచ్చి డీజీపీ ఆఫీసు దగ్గర ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ డీజీపీ ఆఫీసు ముట్టడికి యత్నించింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ ఆఫీసు దగ్గరకు బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. డీజీపీ కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్లేందుకు యత్నించారు. బారికేడ్లు దూకేందుకు యత్నించారు.దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పలువురు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని వాహనాల్లో తరలించారు. పలవురిని అరెస్ట్ చేశారు. ÷ూష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరగనుండగా.. మక్తల్ మున్సిపాలిటీలో 6 వార్డ్ బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహాదేవప్ప ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. మహదేవప్ప మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రత్యర్థుల వేధింపులతోనే మహదేవప్ప ఆత్మహత్య చేసుకున్నాడని అతడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందని డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

## మక్తల్ ఆరోవార్డు అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య



మక్తల్,ఫిబ్రవరి10 మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో ఆరో వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేస్తున బిజెపి అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మంగళవారం తెల్లవారు జామున నారాయణపేట జిల్లా మక్తల్‌లో జరిగింది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల మేరకు . మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు ఎస్టీలకు రిజర్వు కావడంతో ప్రధాన పార్టీలు ముగ్గురు సొంత అన్నదమ్ములనే రంగంలోకి దించాయి. ఇందులో భారతీయ జనతా పార్టీ నుండి మహదేవ్ (43), కాంగ్రెస్ నుంచి అతడి అన్న పోటీలో ఉండగా.. బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన వారి తమ్ముడు నామినేషన్ ఉపసంహరణ రోజున పోటీ నుంచి తప్పుకున్నాడు. పోటీలో ఉన్న ఇద్దరు అన్నదమ్ములు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అయితే, నిన్నటి నుంచి డబ్బు, మద్యం పంపిణీ జరుగుతుండడంతో.. 6వ వార్డులోనూ పంపిణీ చేయాలని పార్టీ శ్రేణులు కోరినట్లుగా సమాచారం. తాను లక్ష రూపాయలు మాత్రమే ఖర్చు చేయగలను.. మిగతాది తన వల్ల కాదని సోమవారం పార్టీ శ్రేణులకు ఆయన తేల్చి చెప్పినట్లుగా తెలుస్తోంది.

# మహదేవప్ప ఆత్మహత్యపై విచారణ చేయాలి

మాఫియా రాజకీయాలతోనే ఆత్మహత్య
కుటుంబ సభ్యులకు బిజెపి నేతల పరామర్శ

మక్తల్,ఫిబ్రవరి10 తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, గిరిజన బిడ్డ ఎరుకల మహదేవప్ప ఆత్మహత్య చేసుకొవడం తీవ్ర కలకలంగా మారింది. మాఫియా రాజకీయాలు, అహంకార ధోరణి తట్టుకోలేకే మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఆత్మహత్యపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పందించారు. మహదేవప్ప ఆత్మహత్య చేసుకోవడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని, మహదేవప్ప కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపి డికె అరుణతో కలసి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై దర్యాప్తు చేయించాలన్నారు. ఆత్మహత్యకు వేధింపులే కారణమని అన్నారు.



ఇదిలావుంటే మహదేవప్పది ఆత్మహత్య కాదు కాంగ్రెస్ చేసిన హత్య అని ఎంపి డికె అరుణ మండిపడ్డారు. 'ఓటమి భయంతోనే బెదిరింపులు, అరాచకాలకు పాల్పడుతున్నారు.

కాంగ్రెస్ పార్టీని రాళ్లతో కొట్టే పరిస్థితి రాబోతోంది. మా సహనాన్ని పిరికితనంగా భావిస్తారా?. ఎన్నికల తరువాత కాంగ్రెస్‌పై యుద్ధం చేయబోతున్నాం. బీఆర్ఎస్ అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ కార్యకర్తలదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్తాపితం చేసే రోజులొచ్చాయి. మహదేవప్ప ఆత్మహత్యకు కారకులైన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలి. నిష్పాక్షికంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షాంచాలని ఆమె డిమాండ్ చేశారు.



## వరుసగా మూడో రోజు లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు..

### ఇవాళ్టి లాభాలకు కారణం అదే..!

: దేశీయ స్టాక్ మార్కెట్‌లు వరుసగా మూడో రోజు కూడా లాభాలతో ముగిశాయి. ఇవాళ్టి ట్రేడింగ్‌లో కొన్ని కంపెనీల మూడో త్రైమాసిక (ఉఖ్ఖుతీవతీ 3) ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉండటంతో సూచీలు లాభపడ్డాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 208 పాయింట్లు లాభపడి 84,065 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 67 పాయింట్‌ల లాభంతో 25,935 వద్ద ముగిసింది. ప్రధాన సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్‌లు మెరుగ్గా రాణించాయి.

నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.49 శాతం, ఎన్ఎస్ఈ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.38 శాతం చొప్పున లాభపడ్డాయి. ముఖ్యంగా మైక్రోక్యాప్ కంపెనీల షేర్లకు మంచి డిమాండ్ కనిపించింది. డిసెంబర్ త్రైమాసికంలో బలమైన ఫలితాల నేపథ్యంలో నిఫ్టీ మైక్రోక్యాప్ 250 సూచీ ఏకంగా ఒక శాతం పెరిగింది. విదేశీ సంస్థాగత మదుపర్లు కొనుగోళ్లు కొనసాగించడం, సానుకూల అంతర్జాతీయ సంకేతాలు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై నెలకొన్న ఆశలు మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతునిచ్చాయి.

ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ మినహా అన్ని రంగాల సూచీలు లాభాల్లోనే ట్రేడయ్యాయి. నిఫ్టీ

# మళ్లీ 84,000 పైకి సెన్సెక్స్



**రూ.6 లక్షల కోట్ల సంపద వృద్ధి**

ముంబై: స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వరుసగా రెండో రోజూ లాభపడ్డాయి. సోమవారం ఒకదశలో 734 పాయింట్లు ఎగబాకి 84,314.68 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. చివరికి 485.35 పాయింట్ల లాభంతో 84,064.75 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 228.55 పాయింట్లు పెరిగి 26,000 మైలురాయికి చేరువైనప్పటికీ, ఆఖర్లో 173.60 పాయింట్ల వృద్ధితో 25,867.30 వద్ద క్లోజైంది. భారత్-అమెరికా మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందం కుదరిన ఉత్సాహంలో ట్రేడర్లు జోరుగా కొనుగోళ్లకు పాల్పడటం ఇందుకు దోహదపడింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎ?ఫఐఐ) కొనుగోళ్లు కూడా ఇందుకు తోడయ్యాయి. దాంతో మన ఈక్విటీ మార్కెట్ సంపదగా పరిగణించే బీఎ?సఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ (క్యాపిటలైజేషన్) ఒక్క రోజులో రూ.6 లక్షల కోట్లు పెరిగి రూ.473.34 లక్షల కోట్లకు (5.24 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 22 రాణించాయి.

రూ.17,000 పెరిగిన వెండి కిలో రూ.2.72 లక్షలకు చేరిక

అంతర్జాతీయ మార్కెట్లో ట్రెండ్‌కు అనుగుణంగా దేశీయంగానూ బంగారం, వెండి మళ్లీ ఎగబాకాయి. ఢిల్లీ మార్కెట్లో కిలో వెండి ధర ఒక్కరోజే రూ.17,000 (6.66 శాతం) పెరిగి రూ.2,72,000కు చేరకుంది. 10 గ్రాముల మేలిమి(99.9 శాతం స్వచ్ఛత) బంగారం రేటు రూ.1,300 పెరుగుదలతో రూ.1,58,500 పలికింది. అమెరికన్ డాలర్ మళ్లీ బలహీనపడిన నేపథ్యంలో ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ రేటు ఒక శాతానికి పైగా పెరిగి 5,012 డాలర్లకు చేరగా.. సిల్వర్ 2.81 శాతం వృద్ధితో 80.21 డాలర్ల స్థాయిలో ట్రేడైంది.





## వరుసగా మూడో రోజూ లాభాల జోరు..

**ఫిబ్రవరి 10: భారత స్టాక్ మార్కెట్లు ఇవాల్టికి వరుసగా మూడో రోజు లాభాల్లో ముగిశాయి. దీూజు సెన్సెక్స్ 208.17 పాయింట్లు (0.25%) పెరిగి 84,273.92 వద్ద క్లోజ్ అయింది. చీూజు నిఫ్టీ 67.85 పాయింట్లు (0.26%) ఎగిసి 25,935.15 వద్ద స్థిరపడింది. అంతేకాదు, ఈ రోజు నిఫ్టీకి 26,000 సమీపంలో ట్రేడ్ అయిన రోజుగా నిలిచింది. ట్రంప్‌ను అభ్యర్థించి ఇరాన్ వటీ20 ప్రపంచ కప్: ఈసారి కూడా పాకిస్థాన్‌ను ఓడిస్తాం: అమెరికాహైవేపై మినీ విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్.. ధ్వంసమైన కార్లు..**
**ఏర్పాటురేపు పోలింగ్‌కు సర్వం సిద్ధంహైదరాబాద్ శివారులో భూప్రకంపనలు.. ఇళ్ల నుంచి పరుగులు తీసిన జరూ.700 కోట్ల భూమిని కాపాడిన హైడ్రా..రె అత్తకు కరెంట్ షాక్ ఇచ్చిన అల్లమీ చూపు పవర్‌ఫుల్ అయితే..తేదాలను 51 సెకెన హైదరాబాద్‌లో పులి అవయవాల అక్రమ రవాణా బట్టబయలు..**

## లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే..

### ఎప్పటికప్పుడు వీటిని తీసుకోవాల్సిందే..!




। మన శరీరంలో కాలేయం అనేక విధులను నిర్వర్తిస్తుంది. శరీరం నుండి విషాన్ని బయటకు పంపించడం, శరీర జీవక్రియలను నిర్వహించడం, జీర్ణక్రియకు మద్దతు ఇవ్వడం, శరీరానికి అవసరమైన పోషకాలను నిల్వ చేయడం ఇలా అనేక రకాల విధులను ప్రతిరోజూ నిర్విరామంగా నిర్వర్తిస్తుంది. కాలేయ ఆరోగ్యం ఏ మాత్రం దెబ్బతిన్నా మొత్తం శరీర ఆరోగ్యం దెబ్బతింటుంది. కనుక కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. సరైన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కొన్ని సులభంగా తయారు చేసుకునే పానీయాలను తీసుకోవడం ద్వారా కాలేయాన్ని శుభ్రపరుచుకోవడంతో పాటు కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పానీయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**నీరు, గ్రీన్ టీ..**

కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే నీటిని ఎక్కువగా తాగాలి. నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉండడంతో పాటు శరీరం నుండి విషాలు ఎక్కువగా బయటకు తొలగిపోతాయి. అలాగే క్రీమ్, చక్కెర వంటివి లేకుండా బ్లాక్ కాఫీ తాగడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా చేయడంలో సహాయపడతాయి. దీంతో ఫ్యాటీ లివర్, సిర్రోసిస్ వంటి కాలేయ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. క్రమం తప్పకుండా గ్రీన్ టీని తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి కాలేయ ఆరోగ్యాన్ని కాపాడడంలో మనకు దోహదపడతాయి.

**బీట్ రూట్, నిమ్మకాయ..**

బీట్‌రూట్ రసం కూడా కాలేయ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కాలేయానికి ఒక సహజ టానిక్ లాగా పని చేస్తుంది. బీట్‌రూట్ రసంలో ఉండే బీటాలైన్లు, నైట్రేట్లు కాలేయం నిర్విషీకరణ ఎంజైమ్‌లను పెంచుతాయి. బీట్‌రూట్ రసం తీసుకోవడం వల్ల కాలేయ వాపు తగ్గుతుంది. అలాగే ఆకుకూరలు, క్యారెట్లు, సెలెరీ వంటి వాటితో జ్యూస్ చేసి తీసుకోవడం వల్ల కాలేయంలో డీటాక్సిఫికేషన్ ప్రక్రియతో పాటు కాలేయం ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. తాగడం వల్ల కాలేయం సహజంగా శుభ్రపడుతుంది.

# బనానా షేక్ లేదా అరటి పండ్లు..

## రెండింటిలో ఏవి ఎక్కువ మేలు చేస్తాయి..?

। మన ఆరోగ్యానికి అరటిపండ్లు ఎంతో మేలు చేస్తాయన్న సంగతి మనకు తెలిసిందే. అరటిపండ్లల్లో ఫైబర్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు కలుగుతుంది. పేగు ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి సులభంగా జీర్ణమవుతాయి కనుక వీటిని తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అల్పాహారంగా, చిరుతిండిగా లేదా జిమ్ చేసిన తరువాత వీటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే కొంత మంది అరటిపండును నేరుగా తినడానికి ఇష్టపడరు. అరటిపండ్లతో బనానా షేక్ వంటి వాటిని తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. అయితే అరటిపండ్లను నేరుగా తినడం మంచిదా.. స్నాక్స్ రూపంలో తీసుకోవడం మంచిదా.. అన్న సందేహాలు కూడా మనలో చాలా మందికి వస్తూ ఉంటాయి.

**మిల్క్ షేక్ వద్దు..**

అరటిపండును ఏ విధంగా తీసుకోవడం మన ఆరోగ్యానికి, జీర్ణవ్యవస్థకు మంచిదో.. నిపుణులు దీని గురించి ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అరటిపండును ఏ రూపంలో తీసుకోవాలో వ్యక్తి శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు అరటిపండును నేరుగా తీసుకోవడం మంచిది.



జిమ్ కి వెళ్లే వారు, భారీ వ్యాయామాలు చేసే వారికి క్యాలరీలు ఎక్కువగా అవసరమవుతాయి. కనుక వ్యాయామాలు చేసేవారు అరటిపండును మిల్క్ షేక్ రూపంలో తీసుకోవడం మంచిదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఆయుర్వేదం ప్రకారం అరటిపండును నమలి తినడం మంచిదని వారు చెబుతున్నారు. అరటిపండును నమలడం వల్ల లాలాజలంలో ఉండే సమ్మేళనాలు సక్రియం చేయబడతాయి. దీంతో జీర్ణక్రియ సులభతరం అవుతుంది.

**జీర్ణ క్రియకు ఆటంకం..**

అరటిపండును నమలడం వల్ల దానిలో ఉండే మొత్తం పోషకాలు శరీరానికి చక్కగా అందుతాయి. అరటిపండుతో స్మూతీ, షేక్ వంటివి చేసి తీసుకోవడం వల్ల దానిని నమలాల్సిన అవసరం లేదు. ఇది జీర్ణవ్యవస్థపై అదనపు భారాన్ని కలిగిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఆయుర్వేదం ప్రకారం రెండు రెండు వేరువేరు పదార్థాలను కలిపి తీసుకోవడం వల్ల శరీర సహజ సమతుల్యం దెబ్బతింటుంది. అరటిపండును పాలతో కలిపి మిక్స్ చేసి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీంతో కఫం పెరుగుతుంది. ఇది సైనస్, జలుబు, అలర్జీ వంటి వాటికి దారి తీస్తుంది. బనానా షేక్ పొట్టలోకి చేరిన తరువాత అరటిపండులో ఉండే మాలిక్, సిట్రిక్ ఆమ్లాలు పాలతో కలిసి పెరుగుగా మారుతుంది. దీంతో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. బనానా షేక్ జీర్ణం అవ్వడానికి సమయం పట్టడంతో పాటు పోషకాలను కూడా శరీరం సరిగ్గా గ్రహించదు.




కనుక అరటిపండును నేరుగా తీసుకోవడమే మంచిదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. క్యాలరీలు ఎక్కువగా కావాల్సిన వారు అరటిపండును తిన్న రెండు గంటల తరువాత పాలు తాగడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇలా చేయడం వల్ల జీర్ణ సమస్యలు రాకుండా ఉండడంతో పాటు శరీరానికి పోషకాలు కూడా చక్కగా అందుతాయి. పొట్ట సంబంధిత సమస్యలతో బాధపడే వారు బనానా షేక్ ను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

నవతరం
నేటితరం కోసం...



# బాలీవుడ్‌లోకి కిరణ్ అబ్బవరం



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తన కెరీర్‌లో మరో భారీ అడుగు వేయబోతున్నారు. 'క' చిత్రంతో పాన్-ఇండియా స్థాయిలో తన సత్తా చాటిన కిరణ్, ఇప్పుడు బాలీవుడ్ ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా నిర్మాణంలో ఒక భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు సంతకం చేసినట్లు తెలుస్తుంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని జీ స్టూడియోస్ అధినేత ఉమేష్ బన్సాల్‌తో కలిసి ప్రేరణ అరోరా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించనుండగా, కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ సంస్కృతి మరియు పురాణాల నేపథ్యంలో సాగే ఒక అద్భుతమైన మైథాలజీ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమా కోసం మేకర్స్ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించబోతున్నారు. గ్రాండ్ విజువల్స్ మరియు హై టెక్నికల్ వాల్యూస్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ చిత్రం రూపొందనుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి సెప్టెంబర్ నెల నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని చిత్ర బృందం నిర్ణయించినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం బాలీవుడ్ లేదా టాలీవుడ్‌కు చెందిన ఒక అగ్ర నటిని హీరోయిన్‌గా ఎంపిక చేసే ప్రక్రియలో చిత్ర యూనిట్ ఉంది. భక్తి, భావోద్వేగాలు, డ్రామా మరియు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌ల కలయికతో ఈ కథ ఉండబోతోందని, ప్రేక్షకులకు ఇది ఒక సరికొత్త దృశ్యకావ్యాన్ని అందిస్తుందని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సినిమా టైటిల్, దర్శకుడు మరియు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. 'క' సినిమా విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కిరణ్ అబ్బవరం, ఈ గ్లోబల్ ప్రాజెక్ట్‌తో బాక్సాఫీస్ వద్ద తనదైన ముద్ర వేయాలని సిద్ధమవుతున్నారు.

## టాక్సిక్ సినిమా విడుదల అవుతుందా!?




'టాక్సిక్' చిత్ర నిర్మాత వెంకట్ కె నారాయణ చిక్కుల్లో పడ్డారు. అనుమతికి మించి అటవీ భూమిని వాడుకున్నారని, అక్కడి చెట్లను నరికివేశారని ఆ శాఖ మంత్రి ఆరోపణ చేస్తున్నారు. ఈ విషయమై ఆయనపై కేసు కూడా పెట్టారు.
టాక్సిక్ సినిమా విడుదల అవుతుందా!?'కేజీఎఫ్' ఫ్రాంచైజ్ మూవీస్ తర్వాత కన్నడ స్టార్ హీరో యశ్ నటిస్తున్న సినిమా 'టాక్సిక్' . ఈ చిత్రాన్ని కేవియన్ ప్రొడక్షన్ సంస్థ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ప్రముఖ మలయాళ నటి గీతూ మోహన్ దాస్ ఈ మూవీని డైరెక్ట్ చేస్తోంది. మార్చి 19న 'టాక్సిక్' మూవీని కన్నడతో పాటు ఇతర ప్రధాన భారతీయ భాషల్లో విడుదల చేయాలని నిర్మాత వెంకట్ కె నారాయణ సంకల్పించారు.
అయితే ఈ సమయంలో ఊహించిన అవాంతరాలు ఆ చిత్ర బృందానికి ఎదురవుతున్నాయి. తాజాగా 'టాక్సిక్' నిర్మాతపై కర్ణాటక అటవీశాఖ కేసు పెట్టింది. పోలీసులు సైతం దీనిని రిజిస్టర్ చేసుకుని ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేశారు.

## జోర్డాన్‌లో డ్రాగన్ యాక్షన్ సీన్స్ షూటింగ్


టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్-డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్' సినిమాపై అభిమానుల్లో రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి.
ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ జోర్డాన్‌లో జరుగుతోంది. అక్కడ ఎన్టీఆర్‌పై అత్యంత భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఈ యాక్షన్ ఎపిసోడ్ పూర్తయిన వెంటనే ఓ స్పెషల్ సాంగ్‌ను షూట్ చేయనున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఆ పాటలో ఎన్టీఆర్ స్టెప్స్‌తో పాటు హీరోయిన్ రుక్మిణీ వసంత్ గ్లామర్ ప్రధాన ఆకర్షణగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ప్రశాంత్ నీల్ స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సాంగ్‌ను కూడా గ్రాండ్ లెవల్‌లో తెరకెక్కించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలిచే అవకాశముంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని యూనిట్ చెబుతోంది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా నిలవాలని ప్రశాంత్ నీల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడని సమాచారం. అందుకే స్క్రిప్ట్ దశలోనే ఆయన చాలా సమయం కేటాయించాడట. కథ, స్క్రీన్‌ప్లే, యాక్షన్ బ్లాక్స్ అన్నింటినీ అత్యంత జాగ్రత్తగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఆయన సంగీతం ఇప్పటికే ప్రశాంత్ నీల్ సినిమాలకు భారీ ప్లస్ పాయింట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.



## కొచ్చైడైయాన్ నిర్మాతకు మద్రాస్ హైకోర్టు నోటీసులు

యాడ్ బ్యూరోకు రెండున్నర కోట్లు చెల్లించాలని ఆదేశం

చెక్ బౌన్స్ కేసులో 'కొచ్చడైయాన్' సినిమా (తెలుగులో 'విక్రమసింహ') నిర్మాతకు మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. యాడ్ బ్యూరో సంస్థకు నాలుగు వారాల్లో రూ.2.5కోట్లు చెల్లించాలని లేదంటే ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించింది. రజనీకాంత్ కథానాయకుడిగా ఆయన కుమార్తె సౌందర్య దర్శకత్వంలో 2014లో వచ్చిన 3డీ మోషన్ క్యాప్చర్ మూవీ 'కొచ్చడైయాన్'. దీపిక పదుకొణె కథానాయిక. ఈ సినిమా నిర్మాణ పనులకు బెంగళూరుకి చెందిన యాడ్ బ్యూరో అడ్వర్టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి మీడియా వన్ గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ డైరెక్టర్లలో ఒకరైన మురళీమనోహర్ రుణం తీసుకున్నారు. తిరిగి చెల్లింపుల్లో భాగంగా 2014లో మురళీమనోహర్ యాడ్ బ్యూరో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అబిర్ చంద్ నహర్‌కు రూ.5 కోట్ల చెక్ ఇచ్చారు. అది బౌన్స్ కావడంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. మొదట ఈ కేసులో మురళీ మనోహర్‌కు ట్రయిల్ కోర్టు ఆరు నెలలు జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ ఆయన మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ఇచ్చిన గడువులోపు యాడ్ బ్యూరో అడ్వటంల్గ÷జింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.2.5 కోట్లు చెల్లించాలని లేదంటే జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని ఆదేశించింది.







## విశ్వంభరకు ప్రత్యేకంగా టైటిల్ కార్డ్స్

చిరంజీవి, వశిష్ట కాంబినేషన్‌లో రాబోతున్న సోషియో-ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టైటిల్ కార్డ్స్ విషయంలో దర్శకుడు వశిష్ట తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన 'లియో' సినిమా తర్వాత యానిమేటెడ్ టైటిల్ కార్డ్స్ వేయడం అనేది ఒక ట్రెండ్‌గా మారిపోయిందన్న సంగతి తెలిసిందే, అయితే తన సినిమా కోసం ఆ రొటీన్ ఫార్ములాను ఫాలో అవ్వడం తమకు ఇష్టం లేదని వశిష్ట క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ ట్రెండ్‌ను బ్రేక్ చేస్తూ 'విశ్వంభర' కాన్సెప్ట్‌ను ప్రతిబింబించేలా ఏకంగా ఎనిమిది రకాల ప్రత్యేకమైన మెగాస్టార్ టైటిల్ కార్డ్ డిజైన్స్‌ను చిత్ర బృందం రూపొందించినట్లు తెలుస్తుంది. పంచభూతాల నేపథ్యంలో సాగే ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ప్రతి టైటిల్ కార్డ్ ఒక ప్రత్యేకమైన ఎలిమెంట్‌ను ప్రేక్షకులకు పరిచయం చేయబోతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో, చిరంజీవి ఇమేజ్‌ను మరో లెవల్‌లో చూపిస్తూ ఈ కార్డ్స్ డిజైన్ చేయబడ్డాయి. కేవలం టైటిల్ కార్డ్స్ కోసమే దర్శకుడు ఇంతటి కసరత్తు చేశారంటే, వెండితెరపై సినిమా ఏ స్థాయి విజువల్ వండర్‌గా ఉండబోతుం దోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త సంచలనాలు సృష్టించడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## వారణాసిలో ప్రియాంక పాత్ర

**రాజమౌళి సినిమాలంటే ఇష్టమన్న నిక్**



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా నటిస్తోన్న చిత్రం 'వారణాసి'లో ప్రియాంక చోప్రా.. మందాకిని అనే ప్రధాన పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ప్రియాంక ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై ఆమె భర్త నిక్ జోనస్ మొదటిసారి స్పందించారు. ఈ సినిమా గురించి ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. తను 14 నెలల నుంచి ఓ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉంది. 'ఆర్ఆర్ఆర్' లాంటి గొప్ప చిత్రాన్ని రూపొందించిన రాజమౌళి దీన్ని రూపొందిస్తున్నారు. ఆయన నుంచి వస్తోన్న మరో భారీ చిత్రమిది. అద్భుతంగా ఉండనుందని నమ్ముతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నిక్ భారతీయ చిత్రాల గురించి మాట్లాడారు. తనకు ఇండియన్ సినిమాలు అంటే ఎంతో ఇష్టమన్నారు. గొప్ప చిత్రాలు ఉన్నాయని కొనియాడారు. భారతీయ సంగీతమన్నా అభిమానమన్నారు. భారత్‌లో ఉమ్మడి కుటుంబవ్యవస్థ ఉందని అది తనకు చాలా ఇష్టమన్నారు. ఏదైనా వేడుక జరిగినప్పుడు అందరూ కలిసి సరదాగా ఉంటారని తెలిపారు. 'వారణాసి' విషయానికొస్తే.. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ మూవీ 2027 ఏప్రిల్ 7న విడుదల కానుంది.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: